# భారతదేశ చరిత్ర

## జైన, బౌద్ధమతాలు

**1.** జైన, బౌద్ధమతాల్లో ప్రాచీనమైంది?

1) జైనమతం 2) బౌద్ధమతం 3) రెండూ 4) ఏదీకాదు

**2.** క్రీ.పూ.6వ శతాబ్దంలో నూతన మతాల ఆవిర్భవానికి కారణం కాని అంశం?

1) ఆధ్యాత్మిక అశాంతి 2) బ్రాహ్మణ ఆధిక్యత

3) వస్తుమార్పిడి విధానం 4) యజ్ఞయాగాల నిర్వహణ వ్యయం

**3.** కిందివాటిలో అతి ప్రాచీన మతం?

1) జైనమతం 2) బౌద్ధమతం 3) అజీవక మతం 4) హిందూ మతం

**4.** జైనమత గురువులను ఏమని పిలుస్తారు?

1) పరివ్రాజకులు 2) సంప్రతులు 3) తీర్థంకరులు 4) సంతులు

**5.** 22వ తీర్థంకరుడైన అరిష్టనేమి గుర్తు?

1) పాము 2) ఎద్దు 3) సింహం 4) శంఖం

**6.** అస్థేయ వ్రతం అంటే?

1) ఆస్తి కలిగి ఉండటం 2) దొంగతనం చేయడం

3) ఆస్తి లేకపోవడం 4) దొంగతనం చేయకపోవడం

**7.** కిందివాటిలో జైనమతానికి సంబంధించి సరికానిది?

1) చారిత్రకంగా జైనమత స్థాపకుడు వర్ధమాన మహావీరుడు.

2) జైనమత గ్రంథాలను అంగాలు అంటారు.

3) జైనమత సంప్రదాయంలో 24 మంది తీర్థంకరులున్నారు.

4) జైనమతం సల్లేఖన వ్రతాన్ని బోధించింది.

**8.** జైన త్రిరత్నాల్లో లేనిది?

1) సరైన జ్ఞానం 2) సరైన విశ్వాసం 3) సరైన నడవడిక 4) సరైన వాక్కు

**9.** బౌద్ధ త్రిరత్నాల్లో లేనిది?

1) ఆరామం 2) ధర్మం 3) సంఘం 4) బుద్ధుడు

**10.** బౌద్ధమత గ్రంథాలను ఏమంటారు?

1) ద్వాదశాంగాలు 2) త్రిపిటకాలు 3) త్రిరత్నాలు 4) ఆర్యసత్యాలు

**11.** మధ్యేమార్గంగా పేరొందిన మతం?

1) జైనమతం 2) బౌద్ధమతం 3) చార్వాక మతం 4) అజీవక మతం

**12.** సత్యం కోసం అన్వేషించేవారిని ఏమంటారు?

1) మునులు 2) పరివ్రాజకులు 3) రుషులు 4) సత్యశోధకులు



R-28-6-19

13. వర్ధమాన మహావీరుడి భార్య?

1) వసుంధర 2) యశోధర 3) త్రిశల 4) యశోద

14. బుద్ధుడి వంశం?

1) జృంభిక 2) ఇక్ష్వాక 3) శాక్య 4) జ్ఞాత్రిక క్షత్రియ

15. వర్ధమాన మహావీరుడు ధ్యానం చేసిన సాలవృక్షం ఏ నదీతీరంలో ఉంది?

1) జృంభిక 2) రావి 3) గంగ 4) రిజుపాలిక

16. గౌతమ బుద్ధుడు ఎన్నో ఏట పరివ్రాజకుడయ్యాడు?

1) 19 2) 29 3) 20 4) 30

17. గౌతమబుద్ధుడు జన్మించిన లుంబినీ వనం ప్రస్తుతం ఏ దేశంలో ఉంది?

1) నేపాల్ 2) శ్రీలంక 3) భారతదేశం 4) పాకిస్థాన్

18. వర్ధమాన మహావీరుడి తర్వాత జైనమతానికి ప్రధాన గురువుగా వ్యవహరించినవారు?

1) జంబు 2) ఆర్య సుధర్ముడు 3) వసుమిత్రుడు 4) సంభూత విజయ

19. జైనమతం వల్ల ప్రేరణ పొంది, అభివృద్ధి చెందిన శిల్పకళ?

1) గాంధార 2) అమరావతి 3) నాగార్జునకొండ 4) మధుర

20. కిందివాటిలో బౌద్ధమతంతో సంబంధం లేనిది?

1) స్తూపాలు 2) త్రిపీటకాలు 3) ఆర్యసత్యాలు 4) పంచవ్రతాలు

21. దిగంబర జైనానికి నాయకత్వం వహించినవారు?

1) భద్రబాహుడు 2) స్థూలభద్రుడు 3) సంభూత విజయ 4) ఎవరూ కాదు

22. రెండో జైన పరిషత్తు క్షమశ్రవణుడి నాయకత్వంలో ఎక్కడ జరిగింది?

1) వైశాలి 2) వల్లభి 3) పాటలీపుత్రం 4) రాజగృహం

23. 'జినుడు' అంటే?

1) కోరికలను జయించినవాడు 2) ఇంద్రియాలను జయించినవాడు

3) 1, 2 4) ఏదీకాదు

24. కిందివాటిని జతపరచండి.

| బౌద్ధ సంగీతులు | ప్రాంతం |
|---|---|
| i) మొదటి బౌద్ధ సంగీతి | a) కుందనవనం |
| ii) రెండో బౌద్ధ సంగీతి | b) రాజగృహం |
| iii) మూడో బౌద్ధ సంగీతి | c) పాటలీపుత్రం |
| iv) నాలుగో బౌద్ధ సంగీతి | d) వైశాలి |

1) i-a, ii-b, iii-c, iv-d 2) i-b, ii-a, iii-d, iv-c

3) i-b, ii-d, iii-c, iv-a 4) i-d, ii-b, iii-a, iv-c

25. వర్ధమాన మహావీరుడి తొలి శిష్యుడు?

1) ఆనందుడు 2) జామాలి 3) సుధర్ముడు 4) సంభూత విజయ

**26.** సల్లేఖన వ్రతం ఆచరించిన మౌర్య చక్రవర్తి?

1) మొదటి చంద్రగుప్తుడు 2) చంద్రగుప్త మౌర్యుడు 3) బిందుసారుడు 4) అశోకుడు

**27.** వర్ధమాన మహావీరుడు జన్మించిన, మరణించిన ప్రాంతాలు వరుసగా?

1) లుంబిని, పావాపురి 2) కుంద, కుశినగరం 3) పావాపురి, కుంద 4) కుంద, పావాపురి

**28.** ప్రతీయ సముత్పాద సిద్ధాంతంగా పేరొందిన మతం?

1) బౌద్ధం 2) జైనం 3) అజీవక 4) చార్వాక

**29.** జైనమత తొలి తీర్థంకరుడు?

1) పార్శ్వనాథుడు 2) నేమినాథుడు 3) రుషభనాథుడు 4) వర్ధమానుడు

**30.** పార్శ్వనాథుడి గుర్తు?

1) ఎద్దు 2) పాము 3) సింహం 4) శంఖం

**31.** దిల్వారా జైన దేవాలయాలు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?

1) మధ్యప్రదేశ్ 2) ఉత్తర్‌ప్రదేశ్ 3) గుజరాత్ 4) రాజస్థాన్

**32.** విశ్వవిద్యాలయాలుగా వెలుగొందిన బౌద్ధ నిర్మాణాలు?

1) చైత్యాలు 2) విహారాలు 3) ఆరామాలు 4) అన్నీ

**33.** వల్లభి విశ్వవిద్యాలయం ఏ శాఖకు చెందింది?

1) శ్వేతాంబర 2) దిగంబర 3) హీనయాన 4) మహాయాన

**34.** సంస్కృత భాషకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చిన శాఖ?

1) శ్వేతాంబర 2) దిగంబర 3) హీనయాన 4) మహాయాన

**35.** గోమటేశ్వర విగ్రహం ఉన్న శ్రావణబెల్గోళ ఏ రాష్ట్రంలో ఉంది?

1) మధ్యప్రదేశ్ 2) రాజస్థాన్ 3) గుజరాత్ 4) కర్ణాటక

**36.** కల్పసూత్రాలను ఎవరు రచించారు?

1) వసుమిత్రుడు 2) భద్రబాహుడు 3) స్థూలభద్రుడు 4) ఆనందుడు

## సమాధానాలు

1-1; 2-3; 3-4; 4-3; 5-4; 6-4; 7-1; 8-4; 9-1; 10-2; 11-2; 12-2; 13-4; 14-3; 15-4; 16-2; 17-1; 18-2; 19-4; 20-4; 21-1; 22-2; 23-3; 24-3; 25-2; 26-2; 27-4; 28-1; 29-3; 30-2; 31-4; 32-3; 33-3; 34-4; 35-4; 36-2.

**రచయిత: బొత్స నాగరాజు**